నూతన వధువును ఆశీర్వదించిన మాజీ మంత్రి పువ్వాడ

నూతన వధువును ఆశీర్వదిస్తున్న మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం రూరల్, మే 17: సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సోదరుడు, తమ్మినేని కోటేశ్వరరావు కూతురు తెరిస్కా వివాహం శనివారం రాత్రి ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని తెల్దారుపల్లి గ్రామంలో జరిగింది. వివాహ వేడుకకు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్‌రెడ్డి, సండ్రా వెంకటవీరయ్య, జడ్పీ చైర్మన్ మాజీ లింగాల కమల్‌రాజు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు నూతన వధూవరులు తెరిస్కా, కృష్ణ చైతన్యను ఆశీర్వదించారు.

జోగుపర్తికి కుటుంబానికి తాతా మధు, కందాల పరామర్శ

ప్రసాద్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న తాతా మధు, కందాల ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం, మే 17: మండలంలోని తాళ్లచెరువులో మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు జోగుపర్తి వెంకటేశ్వర్లు సోదరుడు జోగుపర్తి ప్రసాద్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్‌రెడ్డి శనివారం వేర్వేరుగా తాళ్లచెరువులోని వారి స్వగ్రాహానికి వెళ్లి ప్రసాద్ చిత్రపటానికి నివాళి అర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి ప్రకటించారు. తిరుమలాయపాలెం, ఖమ్మం రూరల్ మండలాల అధ్యక్షుడు బాషబోయిన వీరన్న, బెల్లం వేణు, బోడ మంచానాయక్, వాలూరి దామోదర్, మానుకొండ రాజా, షేక్ చాంద్, కొప్పుల ఉపేందర్‌రెడ్డి, గడిపుడి రాజా, వెంకన్న పాల్గొన్నారు.

పలు కుటుంబాలను పరామర్శించిన జడ్పీ మాజీ చైర్మన్

పరామర్శిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ కమల్‌రాజు

మధిర, మే 17: పట్టణంలోని పలు కుటుంబాలను జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు శనివారం పరామర్శించారు. తొలుత అనారోగ్యంతో బాధపడుతున్న గ్రంధి స్వామి, మోదుగు నారాయణ, మధిర మాజీ జడ్పీటీసీ మూడ్ ప్రియాంక అత్తను పరామర్శించారు. పసుపులేటి నాగరాజు కుమారుడు సాయి ఇటీవల మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ కార్యదర్శి అరిగె శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, నాయకులు ముత్తవరపు ప్యారీ, లంకెమల్ల నాగేశ్వరరావు, వీరంశెట్టి సీతారామయ్య, నాగులవంచ రామారావు, ఎస్‌కే.సైదా, చీదిరాల రాంబాబు పాల్గొన్నారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **వెంపటి బాలామణి,** W/o: నంద్రు మనోహరరావు, **వయస్సు :** 49సం||లు, **వృత్తి :** ఉద్యోగము, **నివాసం :** జహీర్‌పుర, ఖమ్మం, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **5** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :
ఖమ్మం జిల్లా రిజిస్ట్రారు మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధిలోని, ఖమ్మం జిల్లా పరిషత్, బోనకల్ మండల పరిషత్, మోటమర్రి గ్రామ పంచాయితీ పరిధిలోని 668.81 చ.గ.లు, విస్తీర్ణంగా గల స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలము మరియు యిట్టి స్థలంలో గల యింటి నెం. 4-124/1 యొక్క ఆర్.సి.సి. యింటి కట్టుబడి విస్తీర్ణము టాయిలెట్స్‌తో సహా 458 చ.అడుగులు, కరెంటు మీటరు, పంపు యుక్తముగా **డాక్యుమెంట్ నెం. 419/2025,** గల స్థిరాస్తికి హద్దులు యిందు వెంట జతపరచబడిన ప్లానులో చూపిన విధంగా హద్దులు : **తూర్పు:** గ్రామ పంచాయితీ రోడ్డు, **దక్షిణం :** గ్రామ పంచాయతీ రోడ్డు, **పడమర :** గ్రామ పంచాయతీ రోడ్డు, **ఉత్తరం :** ఎమ్.హనుమంతరావు గారి స్థలము.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **మధిర బ్రాంచ్** వారు ఇచ్చిన బోగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్టర్ తనఖా చేయించుకొని **పెసరమెల్లి కృష్ణ,** S/o: **వెంకటేశ్వర్లు, వయస్సు :** 41సం||లు, **నివాసం :** మడుపల్లి, మధిర మున్సిపాలిటీ పరిధి, ఖమ్మం జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లెయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి :
ఖమ్మం జిల్లా, మధిర సబ్ రిజిస్ట్రారు వారి పరిధి, మధిర మున్సిపాలిటీ పరిధిలోగల మడుపల్లి గ్రామములో గల 177.80 చ.గజములు విస్తీర్ణముగా గల స్థిరాస్తి స్థలము, మరియు ఇట్టి స్థలములో గల ఇంటి నెం. 3-62గా గల ఇంటి యొక్క ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 415.82 చ.అడుగులు, ఎ.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 54.81 చ.అడుగులు, టాయ్‌లెట్స్ ఆర్.సి.సి. కట్టుబడి విస్తీర్ణము 65.79 చ.అడుగులు, ఇట్టి ఇంటికి గల కట్టుబడులు, వగైరాలతో సహా **డాక్యుమెంట్ నెం. 852/2025,** గల ఆస్తికి హద్దులు : **తూర్పు:** మున్సిపాలిటీ రోడ్డు, **దక్షిణం :** మునగాల కృష్ణ గారి స్థలం మరియు కనకపూడి మోషె గారి ఇల్లు, **పడమర :** కనకపూడి జాని గారి ఇల్లు, **ఉత్తరం :** మారపోగు పుల్లయ్య గారి ఇల్లు.

జి.హరేందర్ రెడ్డి
అడ్వకేట్, ఖమ్మం. సెల్ : 9848022542

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED
★**Staff for reputed** Homeopathy Clinic, Khammam. Homeopathy Doctors (BHMS/MD) -2, Receptionist (any Degree)-2, Manager-1, Cont: 9502755595
KMM-

WANTED
★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-336370-All

FINANCIAL SERVICES
★**Sharing-Properties available** for Private Finance and Bank Loans around Hyderabad. Visit at KPHB Office. Ph: 7032631468.
NT-336491- All

REAL ESTATE
★ కోదాడ నేషనల్ హైవే ముదిగొండ దగ్గర జస్ట్ ఫర్ లాంగ్ DCP లేఅవుట్ కలదు. కేవలం 7500/- రూపాయలకే కలదు. Contact No : 9912451707
KMM -

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదగాలి

కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పక్కన శ్రీమిత్ర, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు

ఖమ్మం అర్బన్, మే 17 : చదువు కోసం చేసే సేవ శాశ్వతంగా నిలిచిపోతుందని, విద్యార్థులు బాగా చదివి సమాజంలో గొప్పస్థాయికి ఎదిగి, మరో నలుగురి ఎదుగుదలకు తోడ్పాటు అందించాలని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం ఎన్ఆర్ఐ ఫౌండేషన్ కార్యాలయంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన 9మంది విద్యార్థులకు శ్రీమిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రూ.3 లక్షల విలువైన ప్రోత్సాహక నగదు, ల్యాప్‌టాప్‌లను కలెక్టర్ చేతులమీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్ పౌరులు మాత్రమే కాక, దేశ అభివృద్ధికి పాలకులు కావాలన్నారు. గతంలో అమ్మాయిలకు చదువుకునే అవకాశం లభించలేదని, నేడు విద్యావకాశాలు సులభంగా లభిస్తున్నాయని వీటిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దటానికి కృషిచేస్తున్న శ్రీమిత్రా ఫౌండేషన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులను కలెక్టర్ అభినందించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులు వెన్నెల, యశ్వంత్, సాయి, తిరుమలదాసు, ఉమా, శ్రీమన్య, లక్ష్మి, భవ్య, భావనను అభినందించారు. కార్యక్రమంలో డీఈవో సామినేని సత్యనారాయణ, మిత్రా గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్‌కుమార్, డైరెక్టర్స్ రంగా శ్రీనివాస్, పాలవరపు శ్రీనివాస్, చారుగుండ్ల రవికుమార్, చెరుకూరి యుగేందర్, నాగసాయిగ్యాస్ నాగేష్, ప్రసేన్, ఎన్ఆర్ఐ ఫౌండేషన్ బాధ్యులు బయ్యన్న బాబు, బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, పసుమర్తి రంగారావు, వాసిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

లైసెన్స్డ్ సర్వేయర్లకు 50రోజుల శిక్షణ

ఖమ్మం, మే 17 : లైసెన్స్డ్ సర్వేయర్లకు 50రోజుల పాటు శిక్షణ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం ప్రకారం 5వేల మంది లైసెన్స్డ్ సర్వేయర్లకు అవకాశం కల్పిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకొని, జిల్లా హెడ్‌క్వార్టర్‌లో శిక్షణ అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని పేర్కొన్నారు. ఖమ్మంజిల్లాలో ఎంపికైన ప్రైవేట్ లైసెన్స్డ్ సర్వేయర్లకు మే 26 నుంచి జూలై 26 వరకు ఇల్లెందు క్రాస్‌రోడ్డులో గల ట్రైనింగ్ అండ్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్‌లో శిక్షణ ఉంటుందన్నారు.

అసిస్టెంట్ కమిషనర్‌గా లక్ష్మీప్రసాద్

ఖమ్మం అర్బన్, మే 17 : విద్యాశాఖ పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్(ఏసీ)గా లక్ష్మీప్రసాద్ నియమితులయ్యారు. డీజీ(డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్స్) కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న లక్ష్మీప్రసాద్‌కి ఏసీగా ఉద్యోగోన్నతి కల్పిస్తూ ఖమ్మం పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఒకటి రెండురోజుల్లో బాధ్యతలు స్వీకరించనున్నారు. ఖమ్మంలో ఏసీగా పని చేస్తూ గత ఆరునెలల నుంచి సెలవులో ఉన్న దానాని హైదరాబాద్‌లో డీజీ కార్యాలయంలో ఏసీగా బదిలీచేశారు.

రీ వెరిఫికేషన్‌కి 556 దరఖాస్తులు

పదో తరగతి ఫలితాల అనంతరం రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేసుకున్న అనంతరం పరీక్షల విభాగం అధికారులకు పత్రాలు అందజేసే ప్రక్రియ శనివారం ముగిసింది. గత వారంరోజులుగా నగరంలోని ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రక్రియలో 556 మంది రీ వెరిఫికేషన్ కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెల 19వ తేదీ వరకు పరీక్షల విభాగం అధికారులు ఆయా దరఖాస్తులను ఆన్‌లైన్ చేయనున్నారు. ప్రక్రియను పరీక్షల విభాగం ఇన్‌చార్జి ఏసీ రమేష్, సీనియర్ అసిస్టెంట్ యూసఫ్‌అహ్మద్ నిర్వహిస్తున్నారు.

కూచిపూడిలో ఖమ్మం విద్యార్థిని సత్తా

జైశ్రీని అభినందిస్తున్న గోరేటి వెంకన్న

రఘునాథపాలెం, మే 17: హైదరాబాద్ రవీంద్రభారతి విష్ణు విలాసంలో జరిగిన రాష్ట్రస్థాయి నృత్య ప్రదర్శనలో ఖమ్మం నగరానికి చెందిన జైశ్రీ సత్తా చాటింది. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో మోహన్ ట్రస్ట్ వారు నిర్వహించిన కూచిపూడి ప్రదర్శనలో చిన్నారి అత్యంత ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతిని కైవసం చేసుకుంది. ప్రతిభ చాటిన జైశ్రీకి ప్రముఖ కవి, గాయకుడు గోరేటి వెంకన్న శనివారం మెమోంటో అందించి అభినందించారు.

రేపు ఎర్రుపాలెంలో రైతు సదస్సు

ఎర్రుపాలెం, మే 17: రైతాంగ సమస్యల పరిష్కారం కోసం సోమవారం ఉదయం 10 గంటలకు ఎర్రుపాలెంలోని సర్దార్ జమలాపురం కేశవరావు మెమోరియల్ జూనియర్ కళాశాలలో రైతు సదస్సు నిర్వహించనున్నట్లు రైతు సంఘం నాయకులు దివ్వెల వీరయ్య తెలిపారు. శనివారం మండలంలోని వెంకటాపురం గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఆయన మాట్లాడారు. సదస్సులో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేశ్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, నాయకులు వాసిరెడ్డి వరప్రసాద్, మడిపల్లి గోపాలరావు హాజరవుతారని పేర్కొన్నారు. రైతులందరూ రాజకీయాలకు అతీతంగా హాజరై జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మద్దాల ప్రభాకర్ రావు, గామాసు జోగయ్య, వెంకట్రామయ్య, వేముల నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, గౌరాజు రాములు, వీరంకి శ్రీను, గౌరాజు నాగేశ్వరరావు, కాలేశ్వరరావు, సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్

సత్తుపల్లి, మే 17: ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని, చట్టాలపై అవగాహన పెంచుకోవాలని లీగల్ సర్వీస్ కమిటీ మండల చైర్మన్ ఎం.శ్రీనివాస్ అన్నారు. శనివారం స్థానిక సబ్‌జైల్‌ను సందర్శించారు. అనంతరం జరిగిన న్యాయ చైతన్య సదస్సులో మాట్లాడుతూ క్షణికావేశంలో చేసే చిన్నచిన్న నేరాలకు శిక్ష అనుభించాల్సి వస్తుందని అన్నారు. జైలు నుంచి విడుదలైన తర్వాత కూడా సమాజంలో మంచిగా నడుచుకొని మంచి పేరు తెచ్చుకోవాలన్నారు. అనంతరం ఖైదీలతో మాట్లాడారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌కే.మీరాఖాసింసాహేబ్, అదనపు జూనియర్ సివిల్ జడ్జి బీఎస్ఎన్.సుమబాల, జైల్ సూపరింటెండెంట్ కుటుంబరాజు, అడ్వకేట్‌లు విజయ్‌కుమార్, వెంకట్రావు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

బ్రాహ్మలకుంటలో ఇంటింటి సర్వే

ప్రజల నుంచి వివరాలు సేకరిస్తున్న సీపీఎం నాయకులు

పెనుబల్లి, మే 17: మండలంలోని బ్రహ్మలకుంటలో ప్రభుత్వ పథకాలపై సీపీఎం ఆధ్వర్యంలో శనివారం ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని, మహిళలకు రూ.2500 ఇవ్వాలని, బస్ సర్వీసులు పెంచాలని, పోడు భూములకు కరెంట్ సౌకర్యం కల్పించాలని కోరారు. ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీల అమలు చేయాలని కోరుతూ సోమవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరుగుతుందని, ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు విఠల్, గాయం తిరుపతిరావు, రాజనేని మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాధిత నిరుపేదలకు న్యాయం చేయాలి

బాధితులతో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

ఖమ్మం రూరల్, మే 17: మున్నేటిపై నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి, మహబూబాబాద్ రోడ్డు విస్తరణలో ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఐ నాయకులు మహ్మద్ మౌలానా, దండి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జలగంనగర్, తాళ్లేసేతండాలో సీపీఐ నాయకులు పర్యటించారు. బాధితులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జలగం నగర్‌లో నాలుగు దశాబ్దాలుగా ఇళ్లు కట్టుకుని ఒక్కో గదిలో రెండు, మూడు కుటుంబాలు నివాసం ఉంటున్నారన్నారు. కేబుల్ బ్రిడ్జి ఏర్పాటుతో సదరు ఆ కుటుంబాలు నిరాశ్రయులవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే విధంగా ప్రధాన రహదారి విస్తరణలో ఇండ్లు కోల్పోతున్న వారికి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు సిద్దినేని కర్ణకుమార్, సింగు నర్సింహారావు, చిన్న వెంకటరెడ్డి, రాంమూర్తి, లక్ష్మీనారాయణ, సీతామహాలక్ష్మి, పసుపులేటి శ్రీను, అంజిబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు ఇవ్వాలి

సత్తుపల్లిటౌన్, మే 17: అర్హులందరికీ ఇందిరమ్మ ఇల్లు, రేషన్‌కార్డులు మంజూరు చేయాలని సీపీఎం డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని సిద్ధారం గ్రామంలో వేపులపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన వారిలో అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి నెలలు కావస్తున్న నూతనంగా ఏ ఒక్కరికీ రేషన్‌కార్డులు మంజూరు చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలులో సమావేశంలో జిల్లా కమిటీ సభ్యుడు జాజిరి శ్రీనివాస్, డివిజన్ కమిటీ సభ్యుడు కొలికపోగు సర్వేశ్వరరావు, మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, నాయకులు ఐనంపూడి సనందనరావు, యలగం కృష్ణ, యలగం రాములు, కువ్వారపు లక్ష్మణరావు, హసావత్ కృష్ణ పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.5 లక్షలు చెక్కు అందజేత

తల్లాడ, మే 17: మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ కాంపెల్లి రాము కొన్ని నెలల క్రితం విద్యుదాఘాతంతో మృతిచెందాడు. విద్యుత్‌శాఖ సహకారంతో మంజూరైన రూ.5 లక్షల చెక్కును మృతుడి కుటుంబానికి శనివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి, విద్యుత్ డీఈ రాములునాయక్ అందజేశారు. అనంతరం రాము చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ, నాయకులు కాపా సుధాకర్, ప్రభాకర్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణలక్ష్మి చెక్కు అందజేత

బోనకల్లు, మే 17: మండలంలోని గోవిందాపురం-ఏ గ్రామానికి చెందిన బిబ్బిళ్ల చుక్కమ్మకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కును తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ శనివారం అందజేశారు. కార్యక్రమంలో భద్రునాయక్, భాగం నాగేశ్వరరావు, భాగం పాపారావు తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

కారేపల్లి, మే 17: ఏకలవ్య మోడల్ స్కూల్స్‌లో ఇంటర్‌లో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్స్ కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సింగరేణి ఏకలవ్య మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ తన్నీరు నాగేశ్వరరావు శనివారం తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా పరిధిలోని 8 ఏకలవ్య స్కూళ్లలో 302 ఖాళీలను స్పాట్ అడ్మిషన్ ద్వారా భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఖాళీ సీట్లకు ఈ నెల 24వ తేదీ వరకు అన్ని ఏకలవ్య స్కూళ్లలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అన్ని సీట్లు ఎస్టీ అభ్యర్థులతో నింపటం జరుగుతుందన్నారు. ఈ నెల 26న చర్ల ఏకలవ్య స్కూల్‌లో కౌన్సెలింగ్ ఉంటుందని తెలిపారు.

పైలెట్ ప్రాజెక్టు కింద మొలుగుమాడు గ్రామం ఎంపిక

ఎర్రుపాలెం, మే 17: రాష్ట్ర ప్రభుత్వం భూసర్వే చేసేందుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎర్రుపాలెం మండలంలోని మొలుగుమాడు రెవెన్యూ గ్రామం ఎంపికైందని తహసీల్దార్ ఎం.ఉషాశారద తెలిపారు. ఈ నెల 19వ తేదీ ఉదయం 11 గంటలకు మొలుగుమాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

ముగిసిన సమ్మర్‌క్యాంపు వేడుకలు

జ్యోతి ప్రజ్వలన చేస్తున్న పార్వతిరెడ్డి

ఖమ్మం అర్బన్, మే 17 : స్ప్రింగ్ లీఫ్, టెండర్‌రూట్స్ పాఠశాలలో నిర్వహించిన సమ్మర్ క్యాంప్ తరగతులు శనివారం ముగిశాయి. పార్కులో జరిగిన వేడుకల్లో చైర్మన్ డాక్టర్ వై.నాగమణి, ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి ప్రసంగించారు. వేసవిలో పిల్లలు టీవీలకు, సెల్‌ఫోన్‌లకు సమయాన్ని కేటాయించకుండా పిల్లలకు ఉపయోగపడే శిక్షణ కల్పించామన్నారు. 150మంది విద్యార్థులు పాల్గొని పలు అంశాలను నేర్చుకున్నారన్నారు. విద్యార్థులు ప్రదర్శనలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెడార్ వ్యాలీలో...

ఖమ్మం నగరంలోని సెడార్ వ్యాలీ ఇంటర్నేషనల్ స్కూల్‌లో సమ్మర్ క్యాంపు వేడుకలు శనివారం ముగిశాయి. డీఈవో సత్యనారాయణ, కరస్పాండెంట్ రవిమారుత్, డైరెక్టర్స్ పార్వతిరెడ్డి మాట్లాడుతూ నిరంతరం కొత్త విషయాలు నేర్చుకునే విధంగా సమగ్రమైన ప్రణాళికతో చిన్నారులకు వేసవి సెలవుల్లో శిక్షణ కల్పించామన్నారు. 75మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

జాబ్ మేళా పోస్టర్ ఆవిష్కరణ

వైరాటౌన్, మే 17: వైరాలో మెగా జాబ్‌మేళా పోస్టర్‌ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం ఆవిష్కరించారు. ఈ నెల 24వ తేదీన వైరా నియోజకవర్గ కేంద్రంలో జరిగే మెగా జాబ్‌మేళాను విజయవంతం చేయాలని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

విద్యార్థిని నివేదితకు ఆర్థిక సాయం

వైరాటౌన్, మే 17: లయన్స్‌క్లబ్ ఆఫ్ వైరా, వైరా మండల డాక్టర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మండలంలోని పుణ్యపురం గ్రామానికి చెందిన విద్యార్థిని చెరుకూరి నివేదిత కలకత్తాలోని దుర్గాపురం ఎన్ఐటీ ఇంజినీరింగ్ కళాశాలలో బీటెక్ నాల్గో సంవత్సరం చదువుతుంది. నాల్గో సంవత్సరం కాలేజీ ఫీజు నిమిత్తం వైరా మండల డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ దారెల్లి కోటయ్య చొరవతో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు చింతలపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రూ.35వేలను వైరా సాయిబాబా మందిరంలో నివేదిక తండ్రికి అందజేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ట్రంప్ చేతిలో కీలుబొమ్మగా మోదీ

కారేపల్లి, మే 17: ట్రంప్ చేతిలో ప్రధాని మోదీ కీలుబొమ్మగా మారారని, యుద్ధంలో మరణించిన సైనికుల మరణాలతో రాజకీయాలు అవసరమా.. అని సీపీఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యుడు బాగం హేమంతరావు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం కారేపల్లి క్రాస్‌రోడ్‌లో జరిగిన మండల కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉగ్రవాద చర్యలను అందరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. దండి సురేష్, రావి శివరామకృష్ణ, సుధాకర్, చెన్నైశెట్టి భూషయ్య, పుచ్చకాయల శ్రీను, అనంతరామయ్య, వీరు నాయక్, వడ్డే వెంకటయ్య, బట్టు సంగయ్య, బాగం వెంకన్న పాల్గొన్నారు.

మండలంలో ఏడీఏ పర్యటన

మధిర(చింతకాని), మే 17: చింతకాని మండలంలోని పలుగ్రామాల్లో సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ్‌చంద్ర శనివారం పర్యటించారు. వందనం, నేరడ గ్రామాల్లో జరుగుతున్న ఫార్మర్ రిజిస్ట్రీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేసన్ తప్పనిసరిగా చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎస్.మానస, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు బీ.రాము, ఎస్‌కే.అయేషా, ఫాతిమా, రైతులు పాల్గొన్నారు.

సబ్ స్టేషన్ ఏర్పాటుకు స్థల పరిశీలన

బోనకల్లు, మే 17: మండలంలోని లక్ష్మీపురం రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూమిలో నూతన సబ్‌స్టేషన్ నిర్మాణానికి తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ శనివారం పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సబ్‌స్టేషన్ ఏర్పాటు కోసం గుర్తించిన స్థలానికి సర్వేలతో బౌండరీ ఏర్పాటు చేశామని తెలిపారు. సంబంధిత నివేదికను తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపుతామన్నారు. కార్యక్రమంలో ఆర్ఐ నవీన్‌కుమార్, సర్వేయర్లు, మాజీ సర్పంచ్ కమ్మనేని బాబు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీ టీ షాప్ ప్రారంభం

రఘునాథపాలెం, మే 17 : ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా ఖమ్మం నగరం ఎన్‌టీఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన స్త్రీ టీ షాపును ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు ప్రారంభించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జీపీ స్వర్ణభారతి వీవో వసుంధర సభ్యురాలు సుజాతకు స్త్రీ టీ షాపును మంజూరు చేశారు. ఖమ్మం అర్బన్ తహసీల్దార్ రవికుమార్, ఏపీఎం కేవీ సుబ్బారావు, సీసీలు జ్యోతి, భిక్షమయ్య, వెంకటేశ్వరరావు, రేణుక, రాజేశ్వరి, ఎస్‌బీఐ బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

చేపల చెరువులో విషం

రూ.3 లక్షల విలువైన చేపలు మృతి

ఆరెగూడెం చెరువులో చనిపోయిన చేపలు

కూసుమంచి, మే 17 : గుర్తు తెలియని వ్యక్తులు చేపల చెరువులో విషం కలపడంతో రూ.3 లక్షల విలువైన చేపలు మృతిచెందాయి. ఈ ఘటన నేలకొండపల్లి మండలం ఆరెగూడెం గ్రామంలో శనివారం వెలుగు చూసింది. పోలీసులు, మత్స్య సహకార సంఘ బాధ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామంలో సుమారు 20 కుటుంబాలకు చెందిన మత్స్యకారులు చెరువును జీవనాధారం చేసుకుని జీవిస్తున్నారు. ఈ క్రమంలో యాసంగి పంటలు చేతికి రావడం, చెరువులో నీళ్లు తగ్గడంతో మత్స్యకారులు చేపల వేటకు దిగుతారు. అయితే మరో రెండు రోజుల్లో చేపల వేట ప్రారంభించాలని నిర్ణయించుకున్న మత్స్యకారులకు చేదు అనుభవం ఎదురైంది. గుర్తు తెలియని వ్యక్తులు చెరువులో విషం కలపంతో చేతికొచ్చిన 3 టన్నుల చేపలు మృతిచెందాయి. పది నెలలపాటు కంటికి రెప్పలా కాపాడుకున్న చేపలు మృతిచెందడాన్ని మత్స్యకారులు జీర్ణించుకోలేకపోతున్నారు. చేపల చెరువులో విషం కలిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సంఘ బాధ్యుడు వెంకటేశ్వర్లు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

గుండెపోటుతో పంచాయతీ కార్మికుడి మృతి

మాగి జాలి (ఫైల్)

తిరుమలాయపాలెం, మే 17: మండలంలోని హస్నాబాద్‌లో గ్రామపంచాయతీ కార్మికుడు మాగి జాలి (55) గుండెపోటుతో శనివారం మృతిచెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మృతుడు గ్రామపంచాయతీలో పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజువారికి విధులకు వెళ్లి మధ్యాహ్నం భోజనానికి ఇంటికి వచ్చి భోజనం చేసిన అనంతరం తీవ్రంగా గుండె నొప్పి రావడంతో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతిచెందాడు. మృతుడికి భార్య అనసూర్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉంది. పంచాయతీ కార్మికుడు మృతి పట్ల పలువురు సంతాపం తెలిపారు.

కిష్టారం సొసైటీ అధ్యక్షుడి మృతి

మామిళ్లపల్లి కృష్ణయ్య (ఫైల్)

సత్తుపల్లి, మే 17: మండలంలోని కిష్టారం సొసైటీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ మామిళ్లపల్లి కృష్ణయ్య(50) అనారోగ్యంతో శనివారం హైదరాబాద్‌లో ఆసుపత్రిలో మృతిచెందారు. కొంతకాలంగా అనారోగ్యంగా ఉన్న ఆయన హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. విషయం తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మె ల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ నాయకులు, గ్రామపెద్దలు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

సీపీఎం నాయకుడి మృతి

కొణిజర్ల, మే 17: మండలంలోని పెద్దరామపురం గ్రామానికి చెందిన సీపీఎం నాయకుడు పుణ్యపు వీరభద్రం కుమారుడు ఉపేందర్ (23) గుండెపోటుతో శనివారం మృతిచెందారు. ఆయన భౌతికకాయాన్ని సీపీఎం నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. నివాళి అర్పించిన వారిలో సీపీఎం నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, తాళ్లపల్లి కృష్ణ, తుడుం ప్రవీణ్, పరిమళ నాగయ్య, జంగిల లక్ష్మయ్య, వడ్లముడి రామరావు తదితరులు ఉన్నారు.

ఆంజనేయులుకు కందాల పరామర్శ

కూసుమంచి, మే 17: కూసుమంచి గ్రామానికి చెందిన భోనగిరి ఆంజనేయులు సతీమణి వెంకటవీరమ్మ ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం ఆంజనేయులు ఇంటికెళ్లి వెంకటవీరమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు ఇంటూరి శేఖర్, మల్లీడి వెంకన్న, ఆసీఫ్ పాషా, బుచ్చిబాబు, కిషన్ నాయక్ ఉన్నారు.